

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,25 ఆగస్టు 2025

8 పేజీలు


### టిడిపి జిల్లా కమిటీ ఏర్పాటుపై

# అభిప్రాయ సేకరణ





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నగరంలోని క్రాంతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి , భవిష్యత్ కార్యాచరణ పై టీడీపీ నేతలకు , కార్యకర్తలకు అభిమానులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, చింతలపూడి శాసనసభ్యులు సోంగా రోషన్‌కుమార్, మడకశిర శాసనసభ్యులు రాజు పాల్గొన్నారు. పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ, పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా వ్యవహరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. గత ఐదేళ్లుగా జిల్లాపార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న గన్ని వీరాంజనేయులు అందరినీ సమన్వయంతో నడిపించారనీ, అదేవిధంగా ఇప్పుడు ఎవరికి అవకాశంవచ్చినా,అందరం సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవితో పాటు, కొత్త కమిటీ ఏర్పాటు కోసం నాయకులు ఇచ్చిన పేర్లను హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని, వీటిపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,

- తరువాయి 2లో..

# 108కి సుస్తీ..!

### చికిత్స చేయకుంటే ప్రజల ప్రాణాలకు ఎంతో నష్టం




**ఏలూరు,సూర్యబ్యూరో :** అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను లక్షలాదిగా కాపాడిన 108వాహనాలు క్రమంగా గత వైభవాన్ని కోల్పోతున్నాయి. ప్రజలచే విమర్శలకు గురవుతున్నాయి. జిల్లాలో ఇటీవల వరుసగా రెండు ఘటనలు చోటుచేసుకున్నాయి. మోటార్ సైకిల్ పై వెళుతున్న భార్యాభర్తల కు ప్రమాదం జరిగింది. భార్య వాహనంపై జారీ కింద పడింది. తీవ్ర గాయాలతో 108 వాహనానికి ఫోన్ చేస్తే అర్ధగంట తర్వాత వస్తామని సమాధానం రావడంతో స్థానికులు కంగారుపడ్డారు. భార్యాభర్తల ఆర్త నాధాలను విని చివరికి ఆటోలో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అదేవిధంగా కామవరపుకోట మండలం ఆడమిల్లి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం కోసం ఎదురుచూసి చివరకు వచ్చినఅ వాహనంలో ఎక్కి

- తరువాయి 2లో..

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ




**ఏలూరు, మేజర్‌న్యూస్ :**ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజలదృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం 25 వ తేదీన మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం10గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో

- తరువాయి 2లో..

## అమరావతిలో ఒక భవనానికి

## ఎంఏ షరీఫ్ పేరు పెట్టాలి

### మంత్రి నారాయణకు నరసాపురం నేతల వినతి

**భీమవరం/నర్సాపురం,మేజర్‌న్యూస్ :**శాసన మండలిలో అమరావతి బిల్లును నెగ్గించి ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలనుకాపాడి అమరావతి రాజధానికి జీవం పోసిన అప్పటి శాసనమండలి చైర్మన్, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు షరీఫ్‌ని గౌరవించుకుంటూ అమరావతి రాజధాని నిర్మాణంలో ఏదైనాబ్లాక్‌కి ఎంఏ షరీఫ్‌పేరుపెట్టి

- తరువాయి 2లో..



## నేటి నుండి క్యూఆర్ కోడ్ ఆధారిత 5 లక్షల

## 51 వేల స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

### గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికి కార్డుల పంపిణీకి చర్యలు

### కొత్త స్మార్ట్ కార్డులు పూర్తిగా ఉచితం



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి క్యూఆర్ కోడ్ ఆధారిత 5 లక్షల 51వేల స్మార్ట్ రైస్‌కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ప్రభుత్వం రేషన్ పంపిణీని మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే లక్ష్యంగా పాతకార్డులు స్థానంలో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజులో ముద్రించిన క్యూఆర్ కోడ్ కలిగిన కొత్తరైస్ కార్డులను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. స్మార్ట్ రైస్ కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్నింగ్ చేస్తే లబ్ధిదారుల పూర్తి వివరాలు ఆన్లైన్లో కనిపిస్తాయన్నారు. లబ్ధిదారుడు ఏ తేదీన, ఏసమయంలో, ఏయేవస్తువులనుఎంత పరిమాణంలో ఏ షాపులో తీసుకున్నది సులభంగా తెలుసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని కార్డుదారులందరికీ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈనెల25నుండి 31వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది పంపిణీ చేయగా మిగిలిన కార్డులను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రేషన్ షాప్ డీలర్ ద్వారా రేషన్‌షాప్ వద్దకు వచ్చిన కార్డుదారులకు ఈపోస్‌డివైస్‌ద్వారాడీలర్ అందజేస్తాం న్నారు. సెప్టెంబర్ 16 నుండి 20 వరకు ఇంకా మిగిలిన కార్డులను మళ్ళీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు.

- తరువాయి 2లో..

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**– నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ**



**భీమవరం, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మ.1.30 గంటల వరకు పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నట్టు రుజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒక ప్రకటన లో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారులి.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదార ులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam. ap.gov.in వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయా న్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

### నేటి నుండి క్యూఆర్ కోడ్ ఆధారిత 5 లక్షల 51 వేల స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

మొదటిపేజి తరువాయి

అప్పటికీ కార్డులు తీసుకోకపోతే వాటిని సెప్టెంబర్ 21 తేదీన తగిన కారణాలతో తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తారని, కార్డుదారులు అక్కడ నుండి పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం వీటిని ఈ నెల 25న తొలివిడతగా తొమ్మిది జిల్లాల్లో పంపిణీ శ్రీకారం చుట్టగా, దీనికి ప.గో.జిల్లాను కూడా ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా అంతటా పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ స్మార్ట్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. అలాగే 25వ తేదీ సోమ వారం ఉదయం 10 గంటలకు పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కొత్త రైస్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్ర మాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

### నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

మొదటిపేజి తరువాయి

అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మం డల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యా లయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.inఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమ స్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయా నుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు

**– ఉచిత వినాయక పత్రిమలు, వ్రత పూజ పుస్తకాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే**





**భీమవరం, మేజర్ న్యూస్:** మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్నిరక్షించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని మైత్రి కాలనీస్ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వినాయక పత్రిమాలు, వ్రత పూజ పుస్తకాలను ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేశారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకుంటే కులవృత్తిపై ఆధారపడిన కుమ్మరులకు ఉపాధి లభిస్తుందన్నారు. మట్టితో తయారు చేసిన వినాయకులతో పర్యావరణానికి ఎంతో మేలని, ప్రజలందరూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా కెమికల్స్ లేని మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, పూజించాలని సూచించారు. భగవంతుడు సృష్టించిన సృష్టి ని మనం కలుషితం చేయకుండా మట్టి విగ్రహాల ప్రతిష్ట చేపట్టాలని యువతను, భక్తులను కోరారు. వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మైత్రి కాలనీస్ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు,. అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ఒక్క కేసు నమోదు కాకుండా చూడాలి






**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం వెన్నవెళ్ళవారి పేటలో ఆదివారం బాల్య వివాహాలు– గర్భధారణ వల్ల కలిగే నష్టాలుపైన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ మహిళలకు18 ఏళు ,,పురుషులకు 21 ఏళ్లు నిండిన తరువాత మాత్రమే వివాహాలు జరిపించాలని అన్నారు. బాల్యదశలో వివాహాలు జరిపించడం వల్ల బాలికలకు ఆరోగ్య సమస్యలు సంభవించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో తల్లి,బిడ్డ మరణాల సంభవిస్తున్నాయని అన్నారు.18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే మహిళలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారని,పుట్టిన బిడ్డ కూడా ఆరోగ్యకరంగా ఉంటుంది, కావున వివాహ వయసు దాటిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని సూచించారు. ఏటువంటి న్యాయ సహాయం కావలసి ఉన్నను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలను కాని 15100 కాని సంప్రది ంచవచ్చునని తెలిపారు.

ఐటిడిఏ పివో కె.రాములు నాయక్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన వారికి మంచి చెడులు పైన అవగాహన ఉంటుందని ప్రతి పౌరులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య లేకపోవడం వల్ల బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలుసు కోలేరని,కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నత చదువులు నేర్పించాలని తద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డెమో డాక్టరు దీపిక, సిడబ్ల్యుసి ఇన్చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వర రావు, మాస్టరు ట్రైనీ పి.రత్నరాజు, ఏలూరు గిరిజనుల సంఘ ప్రెసిడెంటు కృష్ణ నాయక్, సోషల్ వర్కరు యం.అజయ్ బాబు, 59వ సచివాలయ అడ్మిన్ మనోజ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా కమిటీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ

మొదటిపేజి తరువాయి

నారా లోకేష్ అంతిమ నిర్ణయం తీసుకుంటారని ఆనిర్ణయాన్ని మనందరం గౌరవిద్దామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.?ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అందరితోనూ సఖ్యతగా ఉంటూ, నిరంతరం ప్రజల్లో ఉంటూ, తన దృష్టికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్న పుట్టా మహేష్ కుమార్ వంటి ఎంపీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి దొరకటం ఇక్కడి ప్రజల, కార్యకర్తలు చేసుకున్న అదృష్టమని చెప్పారు. ఎటువంటి వివాదాలు లేకుండా, నిరంతరం జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేసే వ్యక్తి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.?

ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వరావులతో పాటు, జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావటంతో సమావేశం నిర్వహించిన హాలు కిక్కిరిసిపోయింది.

మంత్రులు, ముఖ్యనేతల ప్రసంగాల అనంతరం.. జిల్లా అధ్యక్ష పదవితో పాటు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, ఇతర పదవులకు పోటీ పడే నాయకులు పార్టీ పరిశీలకులను కలిసి తమ పేర్లను పరిశీలించాలని కోరుతూ దరఖాస్తులు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని మంత్రి గొట్టిపాటి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేతలకు హామీ ఇచ్చారు.

# 108కి సుస్తీ..!

మొదటిపేజి తరువాయి

ఏలూరు ఆసుపత్రికి వస్తుండగా ఆ వాహనం కండిషన్ సరిగా లేక, స్పీడ్‌గా రాలేదని ఆ యువకుడు బంధువులు ఆరోపించారు. ఏలూరు ఆసుపత్రికి రావడం జాప్యం జరిగిందని, అందువల్ల ఆ యువకుడు ప్రాణాపాయంతో మరణించాడని ఆ యువకుడి బంధువులు ఏలూరు ఆసుపత్రిలో రాత్రివేళ ధర్నా చేశారు.

ఈ విధంగా పలుచోట్ల 108 అంబులెన్సుల పరిస్థితి పై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ స్వయంగా 108 విషయాల్లో జోక్యం చేసుకొని ఆదేశాలు ఇచ్చినా అక్కడక్కడ అపసృతులు చోటు చేసుకుంటున్నాయి. కనుక ఫోన్ చేసిన వెంటనే స్పందించి వేలాది మందిని ఈ జిల్లాలో కాపాడిన 108 అంబులెన్సుల కండిషన్ను తక్షణమే చూసి, పరిశీలించి, మరమ్మతులు చేయించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు.

# అమరావతిలో ఒక భవనానికి ఎంఏ షరీఫ్ పేరు పెట్టాలి

మొదటిపేజి తరువాయి

ఆయన గౌరవించు కోవాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు నర్సాపురం తెలుగుదేశం పార్టీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఆదివారం పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన భీమవరం విచ్చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన పరిస్థితిలో ఎంఏ షరీఫ్ రాష్ట్ర గౌరవాన్ని కాపాడారన్నారు. ఆయనను గౌరవించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని రామరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు. అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పొన్నాల నాగబాబు,వాతాడి ఉమామహేశ్వరరావు,గుబ్బల నాగరాజు, కత్తిమండ ముత్యాలరావు,బొల్లా చంటి, పాలూరుబాబ్జి,భూపతి వెంకట నరేష్ బాబు,కొల్లాటి బాలకృష్ణ, సంధి నరసింహారావు,జోగి పండు, హేమంత్,మామిడి చెట్టు సత్యనారాయణ,పాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలు






## ముఖ్యఅతిథిగా పాల్గొన్న హెచ్‌సియు రిజిస్ట్రార్,డి.ఎస్.పి

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామంలో సరస్వతి విద్యాలయంలో జరిగిన ఆరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలు నేటితో ముగిసాయి. గడిచిన నాలుగు రోజులుగా సాగుతున్న ఈ యోగాసన రాష్ట్రస్థాయి పోటీలలో 23 జిల్లాల నుండి సుమారు 550 మంది యోగసాధకులు ఐదు వయస్సు కేటగిరిల లో పది రకాల యోగ పోటీలలో పోటీపడినారు. ఈ పోటీలలోని విజేతలందరూ జాతీయస్థాయిలో జరిగే పాల్గొంటారు. సీనియర్ నేషనల్ యోగాసన ఛాంపియన్షిప్ పోటీలు చత్తీస్గడ్‌లోను, జూనియర్ నేషనల్ యోగాసన ఛాంపియన్షిప్ పోటీలు ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో జరగనున్నాయి. సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు మహారాష్ట్రలోని ముంబైలో జరగనున్నాయి. వీరందరికీ రాష్ట్రస్థాయి యోగాసన అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తరఫున ఇచ్చి పంపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పోటీలలో 87 మంది బంగారు, 87 వెండి, 86 మంది కాంస్య పథకం విజేతలుగా నిలిచారు. వీరందరికీ ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ శ్రీనివాసులు వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్, తాడేపల్లిగూడెం డిఎస్పి విశ్వనాథ్, ప్రత్యేక అతిథి నేషనల్ అబ్జర్వర్ శ్రీ నంద కృపాకర్, అధ్యక్షురాలు అనంతనేని రాధిక, ప్రేమ్ కుమార్ రాజశేఖర్ రెడ్డి వెంకటరమణ దుర్గారావు అధ్యక్షులు మాధవరావు మేనేజర్ కరిబండి రామకృష్ణ, కోశాధికారి వెంకటేశ్వరరాజు వేదిక పై నుండి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ విశ్వనాథ్ మాట్లాడుతూ యోగ అనేది నిత్యజీవితంలో జరుగుతూనే ఉంటుంది దాన్ని మనం వ్యక్తులు తెచ్చుకొని మనల్ని మనం గమనించుకోవడమే యోగ రాధిక చెప్పినట్లు అన్నీ కూడా మనల్ని మనం గుర్తు చేసుకోవాలి. ప్రతి విషయాన్ని తెలివిగా ఆలోచించే పరిష్కరించుకోవాలి ఫ్యామిలీ డిస్టర్బెన్స్ ఎక్కువ ఉన్నాయి. చిన్న వయసు నుంచి మంచి క్రమశిక్షణ సంస్కృతిని చేసుకొని మన గురించి మనం తెలుసుకోవడమే యోగ మీరంతా కూడా రాబోయే కాలంలో 20 ఏళ్లకే మన జీవితంలో చాలా కోల్పోతున్నాం. కానీ యోగా చేసే వాళ్ళు 80 ఏళ్లు కూడా ఉత్సాహంగా ఉన్నారంటే అటువంటి ఉత్సాహాన్ని మీ పిల్లలు అంతా కూడా నేర్చుకొని అలవర్చుకోవాలని విశ్వనాథం తెలియజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ యోగా వల్ల ఎటువంటి యోగం వస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఆరా ఫౌండేషన్ యోగసాధకులు అపర్ణ ప్రసాద్, బోగవిల్లి రాజా, లయన్ ఎల్ ఐ సి మూర్తి, లక్ష్మీనారాయణ, బాలగోపాల రామాంజ నేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, నున్న రాంబాబు, ముత్యాల కృష్ణ, నరసింహారావు, తిరుపతి రాయి, త్రిమూర్తులు, నున్న నాగేశ్వరరావు, సూరిబాబు యోగా బృందం పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రత్యేక జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** అల్లూరి జిల్లాలోని రంపచోడవరం,ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజక వర్గాలను ప్రత్యేక ఆదివాసీ జిల్లాలుగా ఏర్పాటుకు ప్రతీ ఒక్క ఆదివాసీ కృషి చేయాలని ఏపీ గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు,జిఎస్పి ప్రధాన కార్యదర్శి బంధం ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పోలవరం,రంపచోడవరం లను గిరిజన ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రకటించారని పేర్కొన్నారు. గిరిజన ప్రత్యేక పాలన కొరకు అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్నామన్నారు. ఏజెన్సీలో వలసలను నిర్మూలించాలని,గిరిజన హక్కులు,చట్టాల పటిష్టత కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీలో మంత్రుల బృందం పర్యటించి ఆదివాసీ జిల్లాల ఏర్పాటు సౌలభ్యం కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరారు. పోలవరం,రంపచోడవరం ఎమ్మెల్యేలు గిరిజన జిల్లాల సాధనకు ప్రభుత్వంతో చర్చించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిఎస్పీ అధ్యక్షు లు మి



రియాల శ్రీనివాస రావు,రాష్ట్ర అడ్వైజర్ పైదా రమేష్,కన్వీనర్ కుడియం శివరాజు,తెల్లం వెంకట్,వినోద్,కుంజా బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఎరువు కరువు అందుబాటులో లేని యూరియా

## ఆదుకోవాలంటు రైతులు వేడుకోలు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** వ్యవసాయానికి ఎరువుల కొరత వేధిస్తుంది. తొలకరిలోనే వర్షాలు రావడంతో రైతన్నలు వరి నాట్లకు శ్రీకారం చుట్టారు. నాట్లు వేసిన సకాలంలో ఎరువు వేయకపోవడంతో దిగుబడులు తగ్గిపోయే అవకాశం ఉంది. పంటలు పండాలంటే ఎరువులు ఎంతో కీలకం. అటువంటి వ్యవసాయానికి ఎరువుల కొరత వేధిస్తుంది. దీంతో వ్యవసాయ ఖర్చులు రాకపోవడం అప్పులు పెరిగిపోవడం రైతులను మరింత కలవరపెడుతుంది. కౌలు రైతుల పరిస్థితి మరింత అద్వానంగా తయారయ్యేపరిస్థితి ఏర్పడుతుంది. తొలకరి ప్రారంభంలోగా ప్రభుత్వ అధికారులు ఎరువులను సిద్ధం చేయాల్సి ఉండగా అధికారుల సమన్వయ లోపం వల్ల ఏమిటో గాని రైతులకు సకాలంలో ఎరువు కరువయ్యింది. మండలంలోని 2700 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారు. అందులో 970 ఎకరాలను కౌలు రైతులు సాగు చేస్తున్నారు. యూరియా కొరతలేదని ప్రజా ప్రతినిధులు అధికారులు చెబుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో రైతులు యూరియాకోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ప్రాథమిక సహకార సంఘాలలోయూరియా లేకపోవడంతో రైతులు సొసైటీల చుట్టూచెప్పులుఅరిగేలా తిరుగుతున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో వర్షుడు ముఖం చాటేయడంతో వర్షాలు లేక రైతులు అల్లడిపోతున్నారు. ఒకపక్క ఎరువు మరోపక్క వర్షం రైతుల పాలిట శాపాలుగా మారాయి. వర్షాలు లేకపోవ డంతో రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాకు బదులు లిక్విడ్ అమ్మమని అధికారులు చెబుతున్నారని లిక్విడ్ పై రైతులు ఆసక్తి చూపడం లేదని వ్యాపారస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం యూరి యా కొరత లేదని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రియాంక తెలిపారు. యూరియా కోసం ఇండెంట్ పెట్టామని ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా ఉందని ఆమె పేర్కొన్నారు. అయితే యూరియా అయిపోయి చాలా రోజులు అయ్యిందని ఇప్పటికీ యూరియా లేదని ప్రైవేట్ డీలర్లు తెలిపారు. యూరియా లేదని సహకార సంఘాల్లోను ప్రైవేటు డీలర్లు చెబుతుంటే ఉందని అధికారులు చెప్పడం గమనార్హం .

# దృఢమైన సంకల్పం ఆలోచన ధ్యానం చేస్తే అద్భుత ఫలితాలు



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** దృఢమైన సంకల్పం ఆలోచన ధ్యానం చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని పిరమిడ్ మాస్టర్ నాగరమ దేవి అన్నారు. ఆదివారం ఉదయం పెనుమంట్రలో భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరం వద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరంకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీమతి నాగరమాదేవి పాల్గొని జ్ఞానబోధ చేసి ధ్యానశిక్షణ ప్రబోధించారు. తీవ్రమైన ధ్యానసాధన ద్వారా మన గత జన్మలను కూడ తెలుసుకోవచ్చని,తాను పత్రీజీ ప్రభోదించిన శ్వాస మీద ధ్యాసను ఎరుకతో గమనించడంవల్ల ఇది సాధ్యమైనదన్నారు, ధ్యానసాధనతో ఆనందమయ జీవితం గడపాలంటే పరస్పర అవగాహనతో పాటు ఇంగితజ్ఞానంతో వ్యవహరించాలని అర్ధమైంది అనితెలిపారు. దుఃఖ రాహిత్య స్థితి పొందాలంటే తోటివారితో మైత్రి భావన కలిగి ఉండాలని తెలియజేసి అందరితో సామూహిక ధ్యానం చేయించారు. నిర్వాహకులు శ్రీమతి నాగ రమాదేవి గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ కె.వి. డి. ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 16నుండి 22 వరకు తిరుపతిలో ప్రపంచశాంతి కోసం నిర్వహించే ధ్యానయజ్ఞంకు అందరూ తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో భూపతిరాజు రాధ, యం. లక్ష్మి, మౌనిక,పద్మ, ఇందిరాభవాని, నాగధనలక్ష్మి, తులసమ్మ, మధు, పడాల సూర్యనారాయణ రెడ్డి, పార్వతి,సత్యవతి, రమ, సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన వంతెన - పరిశీలించిన విప్ నాయకర్

**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జగన్నాథపురం దగ్గర వంతెన కూలిపోయిన ఘటనను ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతెన కారణంగా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పునరుద్ధరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా టీడీపీ అధ్యక్ష పదవికి పెనుమర్తి నామినేషన్ దాఖలు



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరులో ఆదివారం జిల్లా తెలుగు దేశం పార్టీ సమావేశం క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. పార్టీ పరిశీలకులు ముగ్గురు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవికి తొలి నామినేషన్ న మ ర్పి ం చ బ డి ం ది. చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన పెనుమర్తి రామ్‌కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమక్షంలో రాంకుమార్ నామినేషన్ వేశారు. కాగా పార్టీ అంతర్గత ఎన్నికల ప్రక్రియలో ఇది తొలి నామినేషన్ కావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

సమావేశం విజయవంతంగా కొనసాగగా, జిల్లావ్యాప్తంగా మరికొంతమంది నామినేషన్ వేసినట్లుగా సమాచారంరాబోయే రోజుల్లో మరిన్ని నామినేషన్లు వెలువడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

# వంగవీటి మోహన రంగా సేవలు చిరస్మరణీయం





**– ఎమ్మెల్యే డా.కామినేని, వంగవీటి రాధా, ఎమ్మెల్సీ జయ మంగళ**

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ప్రజల మనిషి వంగవీటి మోహనరంగా చిరస్మరణీయులని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. ముదినేపల్లి మండలం ఈడేపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు దివంగత వంగవీటి మోహనరంగా, ఈడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్నబాబు విగ్రహాలను రంగా తనయుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ , మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు , మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు రెండు విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదినేపల్లి గురజ రోడ్ సెంటర్లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి రంగా అభిమానులు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ఈడేపల్లి చేరుకుని విగ్రహావిష్కరణ చేశారు. రంగా జీవిత ఆశయ సాధనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి వారి పక్షాన నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈరేపల్లి సర్పంచ్ అబ్బిశెట్టి వెంకటేశ్వరరావు, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, ఎఎన్ బాబు, చలసాని జగన్ మోహన్ రావు , పలువురు నాయకులు , పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షనర్‌ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** స్థానిక రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో సంఘ నెలవారీ కార్యక్రమం ఆదివారం సంఘ అధ్యక్షులు బి హరికుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రధాన కార్యదర్శి వైవిఎస్ మూర్తి, గౌరవ సలహాదారు వికే వీరా రావు, ఉపాధ్యక్షులు అర్జున్ రావు, కోశాధికారి ఎండి ముస్తఫా జాయింట్ సెక్రటరీలు జయ రాజు కృష్ణకుమారి, కార్యవర్గ సభ్యులు గాజుల మురళీకృష్ణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఉద్యోగులపెన్షనర్ల సమస్యలను రాష్ట్ర సంఘ నాయకులు ప్రభుత్వ కార్యదర్శి విన్నవించుకున్నప్పటికీ, మంత్రివర్గంలో ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. కొత్త ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఉద్యోగులు, పెన్షనర్లు వారికి మద్దతుగా నిలబడ్డారన్నారు. కూటమి పాలన సంవత్సరం కాలం పూర్తయినా, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. పెన్షనర్లకు వృద్ధాప్య అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం వారికి నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి నివేదిక ఆమోదం, వందన సమర్పణ జరిగాయి.

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు
# తారు రోడ్లుగా నిర్మాణం చేయకపోతే పోరాటం ఉధృతం

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరిక**




**టీ నర్సాపురం,మేజర్‌న్యూస్ :**గ్రీన్ ఫీల్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, పరిహారం పెంచాలని గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు తారు రోడ్లుగా నిర్మాణం చేయాలని, భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం టీ నర్సాపురం లోని శివాలయం ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర కళ్యాణమండపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 2న ఉదయం 10 గంటలకు సర్వీస్ రోడ్లు, పరిహారం పెంపు తదితరు సమస్యలపై జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం వద్ద హైవే దిగ్బంధనం కార్యక్రమం చేపట్టాలని సదస్సు నిర్ణయించింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కున్నారని విమర్శించారు. అతి తక్కువ పరిహారం ఇవ్వడం వలన భూసేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా రోడ్డు నిర్మాణం పూర్తి అవుతున్న దశలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు రైతులను మోసగించడం అన్యాయమన్నారు. రైతులకు, ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. చింతలపూడి, టీ.నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో రైతులు, ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు ఎగ్జిట్స్ నిర్మాణం చేయాలన్నారు. అండర్ పాస్‌లు తగినంత వెడల్పు ఎత్తులో నిర్మాణం చేయకపోవడం వలన కూడా పంటలు తెచ్చుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలుచేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈనెల 4న జరిగిన చలో కలెక్టరేట్ ధర్నా సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు, ప్రజలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

లిగ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు, పర్వతనేని మురళి,మాలెం పాటి హరిబాబు, చీకటి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు రామకృష్ణ, దావులూరి రాంబాబు, అద్దంకి జగ్గారావు, బాహుబలి రాజు, దావులూరి వెంకటేశ్వరరావు, బైగాని సత్యనారాయణ, భూ బత్తుల రాంబాబు, మరీదు నాగేశ్వరరావు, చీకటి సర్వేశ్వరరావు, గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంగా విగ్రహాల అపవిత్రతపై సీఎం చంద్రబాబు ఆరా

**నిందితులపై చర్య తీసుకోవాలని పోలీసు శాఖకు ఆదేశం**

**ఎమ్మెల్యే డాక్టర్ కామినేని,మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధ వెల్లడి**



**కలిదిండి/కైకలూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ (రాధ)తో కలిసి ఆదివారం కలిదిండి, సానారుద్రవరం గ్రామాలలో ఇటీవల రంగా విగ్రహాలకు జరిగిన అపవిత్ర దుర్ఘటనకి స్పందిస్తూ విగ్రహాలను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఈ ఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దాకా వెళ్లిందని వారు పోలీస్ శాఖకు ఆదేశాలు జారిచేసారని త్వరలోనే వారిని పట్టుకుంటారని వారు దొరకగానే రాబోయే రోజుల్లో ఇంకా ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వుండే విధంగా చట్టరిత్యా శిక్ష అమలు చేయిస్తామని తెలిపారు. వంగవీటి రాధామాట్లాడుతు సమాజంలో అల్లర్లు సృష్టించటానికే ఇలాంటి దుశ్చర్యలు చేస్తున్నారని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కామినేని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అని అందరూ సంయమనం పాటించాలని అభిమానులను కోరారు. విగ్రహాలకి పాలాభిషేకం చేసి వెంటనే స్పందించి రంగా గౌరవం కాపాడినందుకు రాధా కామినేనికి ధన్యవాదా లు తెలిపారు. శిధి లావస్థకు చేరిన విగ్రహాలు తొలగించి నూతన విగ్రహాలు నెలకొలపాలని రాధా కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉటాడలో వైసీపీ గ్రామ కమిటీ



**యలమంచిలి,న్యూస్ :** యలమంచిలి మండలంలో వైసిపి మండలాధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు నేతృత్వంలో ఆదివారం ఉటాడ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు మండల, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దొంగ విజయ్ కుమార్, కొక్కిరిగడ్డ రాజేంద్ర, కవురు వెంకట సత్తిబాబు, సరేళ్ళ ఆనంద్ రావు,సాదే సత్యనారాయణ, వీ .వంశీకృష్ణ జి సురేష్, జె సువర్ణ రాజు, కె,గంగాధర్ పి. వెంకట్, నాగరాజు రాంబాబు, అబ్రహం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జోగాడ ఉమామహేశ్వర రావుకు మదర్ థెరెసా జాతీయ అవార్డు



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** మధర్ థెరిసా జాతీయ పురస్కార్ అవార్డ్‌ను అందుకున్న జోగాడ ఉమామహే శ్వర రావు.కోనసీమ జిల్లా రావుల పాలెంలో సి.ఆర్.సి,ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గుడివాడ సి.ఐ. రమణమ్మ విక్టరీ బజార్ అదినేత రెడ్డి చేతులు మీదుగా పాలకొల్లుకు చెందిన జోగాడ ఉమామహేశ్వరరావుకు ప్రతిష్టాత్మకమైన మదర్ థెరిస్సా జాతీయ పురస్కారం అవార్డును అందచేశారు.

గత 18 సంవత్సరాలుగా రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం నిర్వహిస్తూ నిరుపేద వృద్ధులకు చేస్తున్న సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన మధర్ థెరిస్సా జాతీయ పురస్కారం అవార్డు అందుకోవడం సంతోషం గా ఉందని.., ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, జోగాడ ఉమామహేశ్వరరావు దంపతులు.

# ఏలూరు తూర్పు వీధి గంగానమ్మ అమ్మవార్ల జాతరకు రంగం సిద్ధం

**కార్యక్రమాల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్ న్యూస్:**ప్రసిద్ధి గాంచిన ఏలూరు తూర్పువీధి గంగానమ్మ అమ్మవార్ల జాతరకు రంగం సిద్ధం

150 ఏళ్ల చరిత్ర కలిగిన ఏలూరులోని తూర్పు వీధి శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ పోతురాజు బాబుల ఆలయంలో జరగనున్న అమ్మవార్ల జాతరకు ఆదివారం అంకురార్పణ జరిగింది.ఆదివారం ఉదయం జాతర కమిటీ సభ్యులతో కలిసి "తూర్పువీధి శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర ఏ 2025 -26 పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆవిష్కరించారు.అమ్మవార్ల జాతర సందర్భంగా జరిగే ముఖ్య ఘట్టాల తేదీలను ప్రకటించారు.ది 31.10.2025 కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9 గంటల 59 నిమిషాలకు పందిరి రాట వేయుట ముడుపు కట్టుట జరుగుతుంది.ది.23.11.2025 మార్గశిర శుద్ధ తదియ ఆదివారం ఉదయం 9:27 నిమిషాలకు అమ్మవార్లను భూమి మీద పాదం మోపే కార్యక్రమం నిర్వహించబడుతుంది.ది 26.11.2025 మార్గశిర శుద్ధ సప్తమి బుధవారం రాత్రి 9 గంటల 29 నిమిషాలకు అమ్మవార్లను మేడలలో ప్రవేశపెట్టే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడుతుందని కమిటీ ప్రకటించింది.ది.25.01.2026 మార్గసుద్ధ సప్తమి ఆదివారం ఉదయం 4గంటల 59 నిమిషాలకు అమ్మవారి జాతర చేయుటకు కుంభం పోయడం ప్రారంభమవుతుంది.ది 26.01.2026 మార్గసుద్ధ సోమవారం ఉదయం 9గంటల 19 నిమిషాలకు అమ్మవార్లను మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో చిత్ర విచిత్ర వేషధారణలతో బాణాసంచా వెలుగులతో అత్యంత ఘనంగా సాంప్రదాయబద్ధంగాసాగనంపుతూ జాతర కార్యక్రమం నిర్వహించ బడుతుంది.వంశపారంపర్యముగా ఆలయ నిర్వహణను పర్యవేక్షిస్తున్న వంకినేని వారి కుటుంబం ఆధ్వర్యంలో అమ్మవార్ల జాతర ఏర్పాట్లకు ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు అమ్మవారి జాతర సందర్భంగా ఎలాంటి ఇతర శుభకార్యాలు ప్రజలు జరగకూడదు అనే నియమ నిబంధనల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా, వేద పండితులతో చర్చించి అన్ని వర్గాల వారికి సహకరించేలా జాతర తేదీలను రూపొందించటంలో ముఖ్యపాత్ర పోషించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వంకినేని భాను ప్రకాష్ చౌదరి జాతర ఘట్టంలో అత్యంత కీలకమైన కుంభం పోసే ఘట్టం, అమ్మవార్లను సాగనంపే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఇతర పట్టణాల నుంచి, జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి దేశ విదేశాల నుంచి సైతం లక్షలాదిగా భక్తులు త్వరలో రానున్నారు. జాతర సందర్భంగా ఏలూరు ప్రజలు తమ ఇంటి ఆడపడుచును, బంధువులను ఇంటికి పిలిచి సాంప్రదాయబద్ధంగా ఆతిధ్యం ఇవ్వటం ఆనవాయితీగా వస్తుంది.జాతర సందర్భంగా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో కోలాహలంగా ఏలూరు నగరం ఉండడం విశేషం.

# అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు



**తిరువన్నమలై, /ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆదివారం తమిళనాడులోని తిరువన్నమలైలో స్వయంభు వెలసిన శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా పరిపాలన కొనసాగిస్తుందని, ఆ స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుక కరపత్రం



**ఆవిష్కరించిన సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈనెల 31వ తేదీన భారతదేశ విముక్తి సంచార జాతుల 73వ స్వతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న పిలుపునిచ్చారు.ఆదివారం భీమవరంలో సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుకకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో ఉన్న 500 రాజ్యాల దగ్గర సైనికులుగా, గూడాచారులుగా, వారికి వైద్యం చేస్తూ, వారికి సహాయకులుగా ఉంటూ, హిందూ సంస్కృతిని సాంప్రదాయాన్ని గడపగడపకు కళారూపాల ద్వారా తీసుకెళ్తున్న చరిత్ర ఉందని వివరించారు. ఆ సందర్భంలో బ్రిటిష్ సామ్రాజ్యం వాదులు వీరిని అణగదొక్కా లన్న ఉద్దేశంతో కుట్రపూరితంగా, 1871 క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ తీసుకొచ్చి సుమారు 100 సంవత్సరాల పాటు పుట్టిన పిల్లవాడు మొదలు కొని చనిపోయే ముసలివాడు వరకు ఈజాతులకు చెందిన ప్రతివ్యక్తిని నేరస్తుడిగా చిత్రీకరిస్తూ, అక్కడే హతమార్చారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు, 1949 సంవత్సరంలో భారత ప్రభుత్వం అనంతశయన అయ్యంగార్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి భారతదేశ వ్యాప్తంగా అధ్యయనం చేసి 1952 ఆగస్టు 31 వ తారీఖున భారతదేశవ్యాప్తంగా నేరస్తులుగా ఉన్న సంచార జాతుల వారిని విముక్తి జాతులుగా గుర్తిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందని వీరన్న వివరించారు. ఆ అంశాన్ని పురస్కరించుకుని, సంచారజాతులు సంఘం ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ఆ సందర్భంలో ఒక రోజు ముందు ఈనెల 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వీరమ్మ పార్కు దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా రాజధానిలో జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఈ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న పిలుపుని వ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర గౌరవ సలహాదారు గంట వెంకన్న బాబు , జిల్లా నాయకులు సాలా శ్రీను , చుండూరి రాజు , చింత వీర్రాజు , చుండూరి నాగరాజు , పాల్గొన్నారు

# స్వర్ణాంధ్రలో ఏజెంటిక్ ఏఐపై వర్క్ షాప్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :**మండలంలోని సీతారాంపురంలోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ఏఐ అండ్ ఎంఎల్ విభాగం,ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో క్లౌడ్ ఫౌండేషన్ ,ఏజెంటిక్ ఏఐపై కొలిగట్ల ఫణి రవీంద్ర వన్‌డే వర్కుషాప్ నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలోఏఐ భవిష్యత్ కార్యక్రమలు, క్లౌడ్ గురించిన విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం ఆయన లండన్, యు.కె లోని మాస్టర్ కార్డులో ఏఐ & డేటా స్ట్రాటజీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. గతంలో స్వర్ణాంధ్ర కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కే.వెంకటేశ్వర స్వామి,డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏగోపీచంద్, ఏఐ&ఎంఎల్ విభాగాధిపతి డా.బొమ్మ రామకృష్ణ, ఈసిఈ విభాగాధిపతి డా.బి సుబ్రహ్మనేశ్వరావు విభాగ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన కొత్తపల్లి నివాసం

**సుబ్బారాయుడు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**
**దేవాలయాలలో ప్రత్యేక పూజలు**
**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**







**నరసాపురం, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు నివాస ప్రాంతం అభిమానులు, ప్రముఖులు, రాజకీయ నాయకులతో కిటకిటలాడింది. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ ప్రజలే కాకుండా జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలు, పూల బొకేలతో ముంచేస్తారు. భారీ కేక్ ను ఏర్పాటు చేసి సుబ్బారాయుడితో కోయించారు. ఈ సందర్భంగా ముత్యాలపల్లి, లక్ష్మణే శ్వరం, పట్టణంలోని పలు దేవాలయాల్లో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుండే కొత్తపల్లి నివాసం అభిమానులతో నిండిపోయింది.

రాత్రి వరకు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని శుభాకాంక్షలు తెలుపుతూనే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ కొత్తపల్లి నివాసానికి చేరుకుని పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు, వ్యాపారులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఆటో డ్రైవర్లు రహదారి నియమాలు పాటించాలి : ఎస్ఐ



**కుక్కునూర్, మేజర్ న్యూస్ :**కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి ఆదివారం స్థానిక ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా, ఆటో డ్రైవర్లు రహదారి నియమాలను ఖచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నివారించాలని ఆయన సూచించారు.

అలాగే, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని, వాహనాలను సరైన స్థితిలో నిర్వహించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర పత్రాలను ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని ఆయన హెచ్చరించారు. దీని ద్వారా డ్రైవర్లలో ట్రాఫిక్ అవగాహన పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యమని వారు అన్నారు.

# నాసిరకం మొక్కలతో రైతులను మోసం చేస్తున్న ఐటీసీ కంపెనీ ప్రతినిధులు

**నాసిరకం జామాయిల్ మొక్కలవలన నష్టపోతున్న రైతులు**
**నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** నాసిరకం జామాయిల్ మొక్కలు ఇచ్చి ఐటీసీ ప్రతినిధులు రైతులను మోసం చేస్తున్నారని తమకు జరిగిన నష్టాన్ని తిరిగి చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.మండలంలోని రాచన్నగూడెం గ్రామానికి చెందిన పిట్ట మోహన్ ఈనెల 15 తేదీన సారపాక ఐటిసి కంపెనీలో 15 వేల జామాయిల్ మొక్కలను రూ.4 చొప్పున రూ.60 వేల డిడి రూపంలో సొమ్ము చెల్లించి మొక్కలు కొనుగోలు చేశారు. అయితే నాణ్యమైన మొక్కలు కాకుండా నాసిరకం మొక్కలు తనకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.మొక్కలు తన ఇంటి వద్ద దించిన మూడు రోజుల్లో మొక్కలన్ని వాడిపోయి చనిపోయినట్లు రైతు పేర్కొన్నారు. తెగులు సోకిన మొక్కలను తమకి ఇచ్చారని అందువలనే అవి చనిపోయాయని రైతు తెలిపారు. నాసిరకం మొక్కలు సరఫరా చేశారని ఐటిసి కంపెనీ సూపర్వైజర్ నాగరాజు, మేనేజర్ సాయి తేజ అధికారులను ప్రశ్నించగా మొక్కలు తిరిగి ఇవ్వడం కుదరదని తనపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీసీ కంపెనీ అంటే నమ్మకమైనదిని తాను మొక్కలు కొనుగోలు చేస్తే ఐటీసీలో పనిచేసే అధికారులు వేరే నర్సరీలతో కుమ్మక్కై తక్కువ రేటుకు నాసిరకం మొక్కలను కొనుగోలు చేసి రైతులకు అందించి స్వలాభం పొందుతున్నారని పేర్కొన్నారు. ఐటీసీ కంపెనీ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని, తమకు ఇచ్చిన మొక్కలు ఐటీసీ కంపెనీ కాకుండా ప్రైవేట్ నర్సరీల నుంచి ట్యాగ్స్ లేని మొక్కలను ఇచ్చారని తెలిపారు. ఐటీసీ కంపెనీ ప్రతినిధులు చీకటి వ్యాపారం చేస్తూ రైతులను నిండా ఉంచుతున్నారని రైతు మోహన్ ఆరోపించారు. తనకు 20 ఏళ్లుగా జామాయిల్ ప్లాంటేషన్ వేస్తూ వస్తున్నానని అన్నారు. తన పరిస్థితిని అర్థం చేసుకొని తనకు జరిగిన నష్టాన్ని ఐటిసి కంపెనీ ప్రతినిధులు తిరిగి చెల్లించాలని రైతు మోహన్ డిమాండ్ చేశారు. చెల్లించని పక్షంలో తనకు జరిగిన నష్టాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు పేర్కొన్నారు.

# సూరత్‌లోని నిట్‌లో సీటు సాధించిన గజ్జల శ్రీనాథ్



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన గజ్జల శ్రీనాథ్ ఎన్ఐటి కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా శ్రీనాథ్ తండ్రి రవికు మార్ మాట్లాడుతూ శ్రీనాథ్ గుజరాత్‌లోని సూరత్ ఎన్ఐటి కళాశాలలో సీటు పొందినట్లు తెలిపారు. జంగారెడ్డిగూడెం అక్షర పాఠశాల పదవ తరగతిలో 586, ఇంటర్మీడియట్‌లో 953 మార్కులు సాధించినట్లు తెలిపారు. జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో 4909 ర్యాంకు సాధించాడని తెలిపారు. శ్రీనాథ్ ప్రతిభ కనబరిచి సూరత్–నిట్‌లో సీటు సాధించినందుకు పలువురు అభినందనలు తెలిపారు. శ్రీనాథ్ నీట్ సీటు వచ్చినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తల్లి తండ్రులు పేర్కొన్నారు.

# సిపిఎం నుండి బి.సోమయ్య బహిష్కరణ

**జిల్లా కార్యదర్శి ఏ.రవి వెల్లడి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సిపిఎం పార్టీ నుండి పార్టీ పూర్వ జిల్లా,నగర కమిటీ సభ్యులు బి.సోమయ్యను బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లాకమిటీ ప్రకటించింది. ఈమేరకు పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రవి ఆదివారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.అవినీతి,అనైతిక చర్యలతో పాటు పార్టీ విచ్ఛిన్నకర కార్యకలాపాలు,క్రమశిక్షణ ఉల్లంఘన తదితర చర్యల కారణంగా సోమయ్యను పార్టీనుండి బహిష్కరించినట్లు తెలిపారు కొంతకాలం క్రితం ఆయనపై చర్య తీసుకున్నామని అయినా తన తప్పులను గుర్తించి సరిదిద్దుకోకపోగా అవే చర్యలను సమర్థించుకుంటూ పార్టీ విచిన్నకరచర్యలకు పాల్పడుతున్నారన్నారని రవిఆరోపించారు.పార్టీ ప్రమాణాలు, విలువలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని, తన తప్పులను సమర్ధించుకుంటూ పార్టీపై నిందలు వేస్తూన్నారన్నారు. దీనిపై జూలై 21న ద్వారకాతిరుమలలో జరిగిన పార్టీ జిల్లాకమిటీ సమావేశంలో చర్చించి ఆయనను బహిష్కరిస్తూ తీర్మానించిందన్నారు. తర్వాత అయినా అతనిలో మార్పు వస్తుందని ఆశించామన్నారు. ఆయనలో ఏమార్పు లేకపోగా పార్టీనీ కించపరుస్తూ దుష్ప్రచారం సాగిస్తున్నాడని అందుకే, పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. ఇక భవిష్యత్తులో పార్టీకి, ఆయనకు ఎటువంటి సంబంధం లేదని, ఆయన చర్యలకు పార్టీ బాధ్యత వహించదని ప్రజలు గమనించాలని రవి విజ్ఞప్తి చేశారు.

# ఎంబర్ మన్నారు స్వామిని దర్శించుకున్న హైకోర్ట్ న్యాయమూర్తి



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో అర్చకులు స్వాగతం పలికినారు. చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు, కార్యనిర్వహణాధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలి

## జస్టిస్ కృష్ణమోహన్

**నరసాపురం, మేజర్‌న్యూస్ :**నిబద్ధత, అంకితభావంతో పని చేసి ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ న్యాయవాదులకు సూచించారు. ఆదివారం

నరసాపురం న్యాయవాదుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాదులు తమ న్యాయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. దాని కోసం న్యాయవాదులు న్యాయపరమైన అంశాలపైనా, చట్టాలపైనా, న్యాయశాస్త్ర సూత్రాల పైనా చర్చా వేదికలు నిర్వహించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. న్యాయస్థానాల్లో క్రమశిక్షణతో వ్యవహరిస్తూ న్యాయస్థానాలు, న్యాయవాదుల మధ్య సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు.

ఈ సమావేశానికి నరసాపురం బార్ అసోసియేషన్ అద్యక్షులు బూసి విశ్వేశ్వరరావు అద్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.వాసంతి, సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్.వరలక్ష్మి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.రాజ్య లక్ష్మి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విన్నా సూర్యప్ర కాశ్, ఉపాధ్యక్షులు వైదాని నాగేశ్వరరావు, పూరిళ్ళ శ్రీనివాస్,నారిన శ్రీనివాసరావు, నక్కా ఆనంద్ బాబు, తంగెళ్ళ వెంకటేశ్వరరావు, కొల్లా బత్తుల చంద్రశేఖర్, గోరింకల వినోద్, రాయసం రాధారాణి,ఓసూరి జ్యోతి మాంగల్య, కంభాల స్వర్ణ, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి రఘురాం, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), పుప్పాల వెంకట కృష్ణారావు, సారిపల్లి రామ్ సత్తెయ్య, నల్లమిల్లి జోసెఫ్, జె.సైమన్ విజయ్ కుమార్, దేవ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి

**– ఎస్సై వి ఎస్ వీరభద్రరావు**



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** వినాయకచవితి ఉత్సవాల నిర్వహణకు పందిర్లు, పూజ మండపాల ఏర్పాట్లకు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు పొందాలని ఎస్సై వి ఎస్ వీరభద్రరావు తెలిపారు. ఆన్లైన్లో కాకుండా స్వయంగా ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో అనుమతులు ఇసామని ఇందుకు సంబంధించి అన్ని వివరాలు , కమిటీ సభ్యుల పేర్లు , పందిరివిస్తరణ , విగ్రహాలఎత్తు తదితర వివరాలు ఇవ్వాలని డీజేలకు అనుమతులు లేవని ఇచ్చిన నిబంధనల మేరకు ఉత్సవాలు నిర్వహించుకోవాలని వివరించారు.విగ్రహాల నిమజ్జన సమయంలో వినాయక మండపాల వద్ద అశ్లీలనృత్యాలు, ప్రమాదకర బాణా సంచా కాల్చడం తదితర కార్యక్రమాలకు అనుమతులు లేవన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమిటీ వారు పర్యవేక్షించాలన్నారు.జిల్లాలో పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున పోలీస్ వారికి సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో భార్య పురుగుల మందు సేవించి ఆసుపత్రి పాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 12 ఏళ్ల క్రితం మంగళాపురం గ్రామానికి చెందిన పేరం శ్రీను అనే వ్యక్తితో కామాక్షికి వివాహమైంది. వీరి సంసార జీవితంలో ఇద్దరు సం తానం శ్రీను మద్యనికి బానిసై తరచూ భార్యతో ఘర్షణలు , మనస్పర్థలు తట్టుకోలేక కోరుకొల్లులో కాపురం ఉంటున్న కామాక్షి పురుగుల మందు సేవించి ముదినేపల్లి కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద స్పృహ కోల్పోయింది. ఈమెను బంధువులు గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనపై హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో భార్య పురుగుల మందు సేవించి ఆసుపత్రి పాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 12 ఏళ్ల క్రితం మంగళాపురం గ్రామానికి చెందిన పేరం శ్రీను అనే వ్యక్తితో కామాక్షికి వివాహమైంది. వీరి సంసార జీవితంలో ఇద్దరు సంతానం శ్రీను మద్యనికి బానిసై తరచూ భార్యతో ఘర్షణలు , మనస్పర్థలు తట్టుకోలేక కోరుకొల్లులో కాపురం ఉంటున్న కామాక్షి పురుగుల మందు సేవించి ముదినేపల్లి కనకదుర్గ అమ్మవారి గుడి వద్ద స్పృహ కోల్పోయింది. ఈమెను బంధువులు గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనపై హెడ్ కానిస్టేబుల్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగిరిపల్లి బస్ స్టేషన్ పరిశీలించిన ఏలూరు ఏఆర్ఎం



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్‌ల పరిశీలన భాగంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో వున్నా ఆర్టీసీ బస్ స్టేషన్ను ఆదివారం ఏలూరు ఏఆర్ఎం, నూజివీడు డిపో డిఎం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ఎం మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్ లను పరిశీలన భాగంగా మంచినీటి ట్యాప్లను, మరుగుదొడ్లను మొదలైనవి పరిశీలిస్తూ, అతి త్వరలో బస్ స్టేషన్ మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

# తెలుగుదేశంలో నిబద్ధత కలిగిన కార్యకర్తలు






**రాష్ట్రంలోనే జిల్లా తెలుగుదేశంకు కంచుకోట**
**ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**

**భీమవరం/తణుకు మేజర్ న్యూస్ :**నిబద్ధత, విశ్వాసం కలిగిన కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీ సమావేశం ఆదివారం భీమవరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ పార్టీ ఏ క్రమం ఆదిశించినా పశ్చిమ గోదావరి జిల్లా ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జిల్లా నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో సైతం అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. గతం నుంచి తెలుగుదేశం పార్టీకు పశ్చిమ గోదావరి జిల్లా కంచు కోటగా నిలుస్తుందన్నారు. సమష్టి నిర్ణయాలతో జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానంలో నిలిపినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు జిల్లా అంటే ఒక ప్రత్యేక అభిమానం ఉందన్నారు.

గత ప్రభుత్వంలో దుర్మార్గంగా, అన్యాయంగా చంద్రబాబును జైలులో పెడితే జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఆనాడు వైఎస్సార్ సీపీ చేసిన అక్రమాలు, అన్యాయాలను వెలికితీసి ఎన్నో పోరాటాలు చేస్తే అక్రమ కేసులు బనాయించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్వేది గ్రామంలో పగలే వెలుగులు



**బుట్టాయిగూడెం, మేజర్‌న్యూస్:**గ్రామంలోని వీధిలైట్లు రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతూనే దర్శనమిస్తున్నాయి. పగలు లైట్లు ఆర్పేవారు లేకపోవడంతో వాటి ఇష్ట రాజ్యంగా వెలుగులు వెదజ ల్లుతున్నాయి. మండలంలోని అంతర్వేది గూడెం గ్రామంలో పగలు వీధిలైట్లు తీసే నాధుడు కరువయ్యా డు. ఈ గ్రామంలోని రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కరెంటు బిల్లులు వేలాది రూపాయల్లో వస్తున్నాయంటే పంచాయతీ అధికార సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. వారి గృహాల్లో పగలు లైట్లు వేసుకొని ఉంచుకుంటారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఊరు మధ్యలో సీసీ రోడ్డు కి ఇరువైపులా పిచ్చి మొక్కల పెరిగిపోయి అధ్వానంగా ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఒకపక్క ఈగలు మరో పక్క దోమలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేరంటు ఆరోపిస్తున్నారు. అధ్వానంగా ఉండడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత సీజన్లో మలేరియా టైఫాయిడ్ వంటి వస్తాయని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి రంగా





**అలాంటి మహానుభావుడి కొడుకుగా పుట్టడం నా అదృష్టం**
**మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని**

**కైకలూరు, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు** డా.కామినేని శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ (రాధ) తో కలిసి కైకలూరు మండలం ఆలపాడు గ్రామములో రంగా అభిమానులు ఏర్పాటుచేసిన వంగవీటి మోహాన రంగా నూతన విగ్రహావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మనిషిమీద ఒక్కసారి అభిమానం కలిగితే అది ఎన్ని ఏళ్ళు గడిచిన ఇలా విగ్రహ రూపాల్లో వారిని స్మరించుకుంటాము అని తెలిపారు. అలాంటి అభిమానాన్ని ఒక ఎమ్మెల్యే గా రంగా సొంతం చేసుకున్నారు. బ్రతికిన అతీత కాలంలోనే ఇంత మంది అభిమానాన్ని చొరగున్న వ్యక్తి రంగా ఆయన చేసిన సేవలు బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఇప్పటికి చిరస్తాయిగా వున్నాయి అని తెలిపారు. ఒక ఎమ్మెల్యే స్థానిక పరంగానే గుర్తింపు పొందుతాడు కానీ వంగవీటి రంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకి ఆరాధ్యుడు. అందుకే గ్రామాల్లో, వాడల్లో ఇలా విగ్రహాలు ప్రారంభించుకుంటున్నాము అని అన్నారు. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ రంగా పేరు తెలియని తెలుగువారు ఉండరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకొని రాజకీయంలో ప్రకంపనాలు సృష్టించారని, ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా పనిచేసిన రంగ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలో పెద్ద ఎత్తున అభిమానులను సృష్టించుకున్నారు. ఆయన చనిపోయి 35 ఏళ్లు గడిచిన ఇప్పటికి రంగా పేరు రాష్ట్రంలో మారుమోగుతూనే ఉందన్నారు. కుల మతాలకు అతీతంగా పేదల కోసం అండగా నిలిచి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడని కొనియాడారు. వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సంతోషిస్తూ అలాంటి మహానుభావుడి కడుపున పుట్టడం నా అదృష్టం అని మాపై మీరు చూపించే అభిమానానికి జన్మ జన్మలకి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు కొల్లి బాబి, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'సూర్య' వార్తకు స్పందన

## 'దీన్ని రోడ్డు అంటారా? తనిఖీ చేసే వారే లేరా'?

## అనే వార్తతో వెంటనే మరమ్మతులు





**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** టి నరసాపురం మండలంలోని జగ్గవరం అల్లంచర్ల కొత్తగూడెం, కామవరపుకోట వైపు వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చేసిన గంటల వ్యవధిలోనే పూర్తిగా పాడైపోయింది. దాదాపుగా ఒక కిలోమీటర్ రోడ్డు ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు లా మారింది. ఈ అంశాన్ని ఈనెల 23వ తేదీన నేటి దినపత్రిక 'సూర్య' లో ప్రముఖంగా ప్రచురించడం జరిగింది. వెంటనే ఆ వార్తకు ఆర్ అండ్ బి డిఇఇ సిహెచ్ హరికృష్ణ స్పందించారు. ఉన్నత అధికారులతో సంప్రదించి ఆదివారం రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. రోడ్డు మరమ్మతు పనులను టీ. నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు పర్యవేక్షించారు. ఆయనతోపాటు జగ్గవరం, మధ్యాహ్నపు వారి గూడెం సొసైటీ డైరెక్టర్లు, పెద్దింటి నాగ దుర్గా వరప్రసాద్ కూడా ఉన్నారు. కాగా సూర్య దిన పత్రికలో వార్త వచ్చిన వెంటనే అధికారులు స్పందించి రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## వృద్ధాశ్రమంలో పాత్రికేయుని జన్మదిన వేడుకలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వీ లక్ష్మయ్య పుట్టినరోజు సందర్భంగా పడాల వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. మనిషిగా పుట్టినందుకు సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే తపనతో గత కొంతకాలంగా సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామని కుటుంబ సభ్యులు వరలక్ష్మీ లక్ష్మయ్య తెలియజేశారు. ఈ వేడుకలలో సహచర పాత్రికేయులు చింతకాయల దొరబాబు, వానపల్లి పండరీకాక్షుడు, బూర్గుల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## వాసు నాయుడు ఉన్నత శిఖరాలను అధిరోహించలి

సెక్షన్ ఆఫీసర్ దినేష్



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** ఇటీవల జర్మనీలో జరిగిన వరల్డ్ ట్రాన్స్ప లెంట్ గేమ్స్‌లో పాల్గొని రెండవ స్థానంలో నిలిచిన సుంకర నాగ వాసు నాయుడుకి సహచర ఉద్యోగులు అభినంద నలు తెలిపారు.ఈసందర్భంగా కన్నాపురం సెక్షన్ ఆఫీసర్ దినేష్ మాట్లాడుతూ. ఈ పోటీలో 54 దేశాలు పాల్గొనగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల తరపున పాల్గొని భారతదేశానికి రెండవ స్థానంలో బహుమతి తీసుకురావడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారుత్రినాధులు (లేటు) రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ కుమారుడు, ప్రస్తుతం జంగారెడ్డి గూడెం లాగింగ్‌లో (ఎఫ్ఎస్ఓ)గా విధులను నిర్వహిస్తున్నాడని తెలిపారు. దేశ విదేశాలలో డిపార్ట్మెంట్‌కుకీర్తి, ప్రతిష్టలను తీసుకొ స్తున్న వాసు నాయుడుని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను వాసు నాయుడు అవరోధించాలని సహెూ ఉద్యోగులు డిఆర్ఓ ప్రభాకర్, సెక్షన్ ఆఫీసర్ కరీం, కార్యాలయ సిబ్బంది కోరారు.